بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 27.01.2023 (Telugu)**

# వినమ్రులైన పలు బద్రీ అనుచరుల పవిత్ర జీవిత సంఘటనల విశ్వాసభరిత ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 27.01. 2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు కొందరు అనుచరుల గురించి ప్రస్తావింతును. మొదటి ప్రస్తావన హజ్రత్ అబూలుబాబ బిన్ అబ్దుల్ మున్జిర్ (రజి) గారిది. వీరి గురించి మరికొన్ని కథనములు లభించినవి. అల్లామా ఇబ్నె అబ్దుల్ బిర్ర్ తమ రచన అల్‌ఇస్తి'యాబ్‌లో ఇట్లు వ్రాసిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌లోని సూక్తులు وَاٰخَرُوۡنَ اعۡتَرَفُوۡا بِذُنُوۡبِهِمۡ خَلَطُوۡا عَمَلًا صَالِحًا وَّاٰخَرَ سَيِّئًا అనగా ఇంకను కొందరు తమ పాపములను స్వీకరించిరి. వారు మంచి కర్మలను చెడు కర్మలతో కలిపి వేసిరి. ఈ సూక్తుల గురించి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) ఇట్లనిరి. ఇవి తబూక్ యుద్ధములో పాల్గొనలేక పోయిన అబూలుబాబ (రజి) తో పాటు వారి ఏడుగురు, ఎనమండుగురు సహచరుల గురించి గలవు. తర్వాత వారు అల్లాహ్ తఆలా ఆస్థానములో పశ్చాత్తాపము వ్యక్తపరచి, తమను తాము స్థంబములకు కట్టుకొనిరి. వారి మంచి పని పశ్చాత్తాపము కాగా వారి చెడు పని యుద్ధములో పాల్గొనకపోవడమే.

మజ్మ బిన్ జారియా ఇట్లు ఉల్లేఖించారు. హజ్రత్ ఉనైస్ బిన్ ఖతాదహ్ (రజి) అమరులైన తర్వాత వారి భార్య హజ్రత్ ఖన్సా బిన్తె ఖుద్దామ్ తండ్రి ముజైనా తెగలోని ఒక వ్యక్తితో ఆమె వివాహము చేయించిరి. కాని ఆమెకు ఈ వివాహము ఇష్టము లేకుండెను. కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వివాహమును రద్దు చేసిరి. అనంతరం హజ్రత్ అబూ లుబాబ (రజి) ఆమెను వివాహమాడిరి. ఈ దంపతులకు హజ్రత్ సాయిబ్ బిన్ అబూలుబాబ (రజి) జన్మించిరి. అబ్దుల్లాహ్ బిన్ అబీ యజీద్ ఇట్లు ఉల్లేఖించారు. మేము అబూలుబాబ (రజి)తో కలిసి వారి ఇంటికి వెళ్ళితిమి. అక్కడ ఒక వ్యక్తి చినిగిపోయిన దుస్తులు ధరించి కూర్చొని వుండెను. పవిత్ర ఖుర్‌ఆన్‌ను మధుర స్వరముతో పఠించని వ్యక్తి మాలో పరిగణించబడడని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినట్లు మాకు తెలిపెను.

మరొక ప్రస్తావన హజ్రత్ అబూ అల్ జయ్యాహ్ బిన్ సాబిత్ బిన్ నూమాన్ (రజి) గారిది. మరొక కథనము ప్రకారము బద్ర్ యుద్ధములో ఒక రాయి కోణ తగిలినందున వారి మోకాలికి గాయమయ్యెను. కావున వారు తిరిగి (ఇంటికి) వచ్చేసిరి. అనంతరం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి (బద్ర్ యుద్ధపు సామాగ్రిలో) భాగము కేటాయించిరి

ఇంకా హజ్రత్ అన్సా (రజి) ప్రస్తావన గలదు. వీరి యజమాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం. ఇమామ్ జుహ్రీ ఇట్లు తెలిపినారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంలో భేటీ అయ్యేందుకు జుహ్ర్ నమాజ్ తర్వాత వచ్చే వ్యక్తుల కొరకు వీరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ అన్సా (రజి) అనుమతి తీసుకొని ఆయా వ్యక్తులకు చెప్పేవారు.

ఇంకా హజ్రత్ ముర్సద్ బిన్ అబూ ముర్సద్ ప్రస్తావన గలదు. ఇమ్రాన్ బిన్ మన్నాహ్ ఇట్లు తెలిపారు. అబూ ముర్సద్, వారి కుమారుడు ముర్సద్ బిన్ అబూముర్సద్ (రజి) మదీనాకు వలస వెళ్లి నప్పుడు వారిద్దరు హజ్రత్ కుల్సూమ్ బిన్ హిదమ్ (రజి) గృహములో నివాసముండిరి. ముహమ్మద్ బిన్ ఉమర్ ఇట్లనిరి. వారు (రజి) ఉహద్ యుద్ధములో కూడ పాల్గొనిరి. హజ్రత్ అబూ ముర్సద్ కన్నాజ్ (రజి) హజ్రత్ అబూ హంజ (రజి) ఇరువురు సమవయస్కులు, ప్రతిపక్షముగా వుండిరి. హజ్రత్ అబూ ముర్సద్ (రజి) మరియు వారి కుమారుడు హజ్రత్ ముర్సద్ (రజి) ఇద్దరు బద్ర్ యుద్ధములో పాల్గొను అనుగ్రహము పొందిరి.

ఇలాగే హజ్రత్ అబూముర్సద్ (రజి) కన్నాజ్ బనిల్ హుసేన్ అల్‌ఘన్వీ ప్రస్తావన గలదు. హిజ్రి రెండవ సంవత్సరం రబీవుల్ అవ్వల్ నెలలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 30 మంది వలస దారులైన సాయుధ సైనిక ఒక బృందమును తమ చిన్నాన హజ్రత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ నాయ కత్వములో తూర్పున సైఫుల్ బహ్ర్ వైపు పంపిరి. అక్కడే మక్కా గొప్ప నాయకుడు అబూజహ్ల్ మరియు అతని మూడు వందల సాయుధ రోహణుల సైన్యముకు వీరు తలపడిరి. ఇరు సైన్యములు యుద్ధము కొరకు వరుసలలో నిలబడిరి. ఈ ప్రాంత నాయకుడు మజ్దీ బిన్ అమర్ అల్‌జహ్నీ, గొప్ప నాయకుడు మయిాదీ బిన్ అమర్ అల్‌జుహూనీ ఇరు పక్షములకు మధ్యవర్తిత్వము వహించి వారిని ఒప్పించి యుద్ధమును తప్పించిరి. ఈ పర్యటన హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ యుద్ధము పేరున ఖ్యాతి గడించెను. హజ్రత్ అబూముర్సద్ (రజి) కూడ ఈ యుద్ధములో పాల్గొనిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందరికంటే ముందుగా పతాకము హజ్రత్ హంజ (రజి)కు కట్టిరని కథనములలో ప్రఖ్యాతి వహించెను. ఈ యుద్ధములో హజ్రత్ హంజ (రజి) పతాకము హజ్రత్ అబూముర్సద్ (రజి) ఎత్తుకొని వుండిరి.

ఇంకా హజ్రత్ సలీత్ బిన్ ఖైస్ బిన్ అమర్ (రజి) ప్రస్తావన గలదు. హజ్రత్ సలీత్ బిన్ ఖైస్ బిన్ అమర్ (రజి) అన్సార్ తెగ ఖజ్రజ్‌లోని శాఖ బనూ అదీ బిన్ నజ్జార్‌కు చెందిన వారు. మక్కా విజయము సందర్భమున, హునైన్ యుద్ధము సందర్భమున అన్సార్ తెగ బనూ మాజిన్ జెండా హజ్రత్ సలీత్ బిన్ ఖైస్ (రజి) వద్ద ఉండెను. హిజ్రి 13వ సం॥ మరికొందరి దృష్టిలో హిజ్రి 14వ సంవత్సరం ఆరంభములో హజ్రత్ ఉమర్ (రజి) ఖిలాఫత్ కాలములో ముస్లిములు–పారసీకుల మధ్య జుస్ర్ యుద్ధము సంభవించెను. ఈ యుద్ధములో 2 వేల ఈరానీయులు హతము కాగా కొన్ని కథనముల ప్రకారము 6 వేల ఈరానీయులు హతమైరి. ఇలాగే కొందరి దృష్టిలో 18 వందల మంది లేదా నాలుగు వేల ముస్లిములు అమరులైరి. ఈ అమరులలో హజ్రత్ సలీత్ బిన్ ఖైస్ (రజి) కూడ ఉండిరి.

ఇలాగే హజ్రత్ ముజజ్జర్ బిన్ జియాద్ (రజి) ప్రస్తావన గలదు. హజ్రత్ ముజజ్జర్ బిన్ జియాద్ (రజి) మూర్ఖత్వ కాలములో సువైద్ బిన్ సామిత్‌ను హతమార్చిరి. తర్వాత హజ్రత్ ముజజ్జర్ (రజి) మరియు హజ్రత్ హారిస్ బిన్ సువైద్ బిన్ సామిత్ (రజి) ఇస్లాం స్వీకరించిరి. కాని హజ్రత్ హారిస్ బిన్ సువైద్ (రజి) తమ తండ్రి హత్య ప్రతీకారము కొరకు అవకాశము అన్వేషిస్తుండిరి. ఉహద్ యుద్ధములో ఖురైష్‌లు తిరిగి వచ్చి ముస్లిములపై దాడి చేసినప్పుడు హారిస్ బిన్ సువైద్ వెనుక నుండి హజ్రత్ ముజజ్జర్ (రజి) మెడపై దాడి చేసి వారిని హతమార్చెను. హారిస్ బిన్ సువైద్ మోసముతో హజ్రత్ ముజజ్జర్ (రజి)ను హత్య చేశాడని హజ్రత్ జిబ్రాయిల్ (అ) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపి, ముజజ్జర్ (రజి) హత్య ప్రతీకారముగా హారిస్‌కు మీరు మరణ శిక్ష విధించండని వారి సల్లంను ఆదేశించెను. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో హజ్రత్ ఉవైమ్ బిన్ సాయిదహ్

(రజి) మస్జిద్ ఖుబా ద్వారము వద్ద హారిస్ బిన్ సువైద్‌ను హత్య చేసిరి.

ఇంకా హజ్రత్ రిఫాఅ బిన్ రాఫి బిన్ మాలిక్ బిన్ అజలాన్ (రజి) ప్రస్తావన గలదు. రిఫాఅ బిన్ రాఫి బిన్ మాలిక్ బిన్ అజలాన్ (రజి) తమ చిన్నమ్మ వరుస సోదరుడు మఆజ్ బిన్ అఫ్రా (రజి)తో కలిసి మక్కాకు చేరుకొనిరి. సనియ్య పర్వతము నీడన ఆగినప్పుడు వారొక వ్యక్తిని అనగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చూసిరి. కాని మేము వారిని గుర్తు పట్టలేదు. ప్రవక్తుత్వ ప్రకటనదారుడు ఎక్కడున్నారని వారినే ప్రశ్నించితిమి. ఆ వ్యక్తి నేనేనని వారనిరి. మేము అడిగినందున వారు సల్లం మాకు ఇస్లాం గురించి వివరించిరి. హజ్రత్ రిఫాఅ (రజి) ఖానాకాబా ప్రదక్షణ కొరకు వెళ్లిపోయిరి. అక్కడ దుఆ చేసిన తర్వాత వారు కలిమా (వాక్యము) చదివి ఇస్లాం స్వీకరించిరి.

హజ్రత్ రఫాఅ (రజి) ఇట్లనిరి. ఒక రోజు మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి మస్జిద్‌లో కూర్చొని వుంటిమి. ఒక గ్రామీణ వ్యక్తి నమాజ్ చదివి పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాం చేసెను. వారు సల్లం సలాంకు సమాధానమిచ్చి నమాజ్ మరల చదవమని చెప్పిరి. అతడు మరల నమాజ్ చదివి తిరిగి వచ్చి సలాం చేసెను. కాని వారు సల్లం అతనిని మరల నమాజ్ చదవాలని సూచించిరి. ఇలా రెండు మూడు సార్లు జరిగెను. తుదకు మీరు నాకు నమాజ్ నేర్పించండని అతడు వేడుకొనెను. వారు సల్లం ఇట్లనిరి. నువ్వు నమాజ్ కొరకు సంకల్పించినప్పుడు మొదట అల్లాహ్ ఆదేశానుసారము వుజూ చేయుము. తర్వాత జ్ఞాపకున్నచో కొంత భాగము ఖుర్‌ఆన్ చదువుము, అనంతరం ప్రశాంతంగా రుకూ చేయుము, అనంతరం నిటారుగా నిలబడుము, అనంతరం మంచిగా సజ్దా చేయుము, తర్వాత ప్రశాంతంగా కూర్చొనుము, మరల రెండవ సజ్దా చేయుము, అనంతరం నిలబడుము, నువ్వు ఇలా చేసినచో నీ నమాజ్ పూర్తి అగును. నువ్వు ఇందులో ఏమైనా తక్కువ చేసినచో నీ నమాజ్‌లో అంత మేరకు తగ్గుదల ఏర్పడును.

ఇంకా హజ్రత్ ఉసైద్ బిన్ మాలిక్ బిన్ రబీఅ (రజి) ప్రస్తావన గలదు. ఇబ్నె ఇస్‌హాఖ్ ఇట్లు ఉల్లేఖించారు. అబూ ఉసైద్ బిన్ మాలిక్ బిన్ రబీఅ బదర్ యుద్ధములో పాల్గొనిరి. వారి చివరి రోజుల లో వారు చూపు కోల్పోయిరి. అప్పుడు వారిట్లనిరి. నా చూపు మందగించనిచో నేడు బదర్ ప్రాంతములో నేను మీకు దేవదూతలు వస్తున్నటువంటి ఆ పర్వత స్థలమును చూపించేవాడిని. నాకు అందులో ఏమాత్రం అనుమానము, సందేహము కలుగదు. హజ్రత్ అబూ ఉసైద్ బిన్ మాలిక్ బిన్ రబీఅ (రజి) ఇట్లనిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని వుండగా బనూ సల్మా తెగలోని ఒక వ్యక్తి వచ్చి ఇట్లనెను. తల్లిదండ్రులు మరణించిన తర్వాత కూడ వారితో సత్ప్రవర్తన అవసరమేనా? వారు సల్లం ఇట్లనిరి. అవును, వారి కొరకు దుఆ చేయుట, ఇస్తిగ్ఫార్ చేయుట, వారి వాగ్దానములను పూర్తి చేయుట, వారి బంధువులతో మంచిగా కలిసి మెలిసి వుండుట, వారి మిత్రులను గౌరవించుట. ఇలా వారికి కూడ పుణ్యము లభిస్తుండును, వారి క్షమాపణకు మార్గము సుగమం అగుతుండును.

ఉస్మాన్ బిన్ అర్‌ఖమ్ (రజి) తమ తండ్రి ఆధారంగా ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధము రోజున ఇట్లనిరి. నీ వద్ద వున్న పరాజిత శత్రు సామాగ్రిని విడిచి పెట్టుము. కావున ఆయిజుల్ ముర్రుజ్జబాన్ ఖడ్గమును అబూ ఉసైద్ అస్సాయిదీ క్రింద పెట్టిరి. అప్పుడు హజ్రత్ అర్‌ఖమ్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఆ ఖడ్గమును అడిగిరి. కనుక ఆ ఖడ్గమును వారు సల్లం వారికి అందించిరి.

మరో ప్రస్తావన హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్ అసద్ (రజి) గారిది గలదు. మహా ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లం వారి (రజి)కు ఒక పతాకము వారికి అందించి వారి నాయకత్వములో బనూ అసద్‌ను దండించుటకు 150 మంది వలసదారులు, అన్సార్‌తో పంపిరి. వారు (రజి) బదర్, ఉహద్ యుద్ధములలో పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వారు (రజి) చేతికి ఒక గాయము తగిలినందున హి॥జి నాలుగవ సంవత్సరం జమాదిఉల్ ఆఖిర్ నెల మూడవ తేదీన మృతి చెందిరి.

మరో ప్రస్తావన హ॥జత్ ఖల్లాద్ బిన్ రాఫి అజ్జర్ఖాని (రజి) గారిది గలదు. హ॥జత్ ఖల్లాద్ బిన్ రాఫి అజ్జర్ఖాని (రజి) అన్సార్ తెగ బనూ ఖ॥జజ్‌లోని అజలాన్ శాఖకు చెందిన వారు. హ॥జత్ ఖల్లాద్ బిన్ రాఫి అజ్జర్ఖాని (రజి)నే రెండు మూడు సార్లు నమాజ్ చదవాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి, మరల వారు కోరినందున వారికి వారు సల్లం నమాజ్ పద్ధతి నేర్పించిరి.

ఇంకా హ॥జత్ అబ్బాద్ బిన్ బిష్‌ర్ (రజి) ప్రస్తావన గలదు. ఖందఖ్ యుద్ధము సందర్భమున వీరికి చాలా సేవలందించు అను॥గహము లభించినది. హ॥జత్ అబ్బాద్ బిన్ బిష్‌ర్ (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశముతో అబూసుఫ్యాన్‌తో పాటు అతనితో వున్న కొందరు అన్యారాధకులను ఎదురించిరి. తద్వారా వారు తిరిగి పోక తప్పలేదు. ఈ సందర్భమున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారముకు రక్షణ కలిగించు అను॥గహము సైతం హ॥జత్ అబ్బాద్ బిన్ బిష్‌ర్ (రజి) పొందిరి. హ॥జత్ ఉమ్మె సల్మా (రజి) ఇట్లు ఉల్లేఖించారు. హ॥జత్ అబ్బాద్ బిన్ బిష్‌ర్ (రజి)ను అల్లాహ్ తఆలా కరుణించుగాక! వారు అందరి కంటే ఎక్కువ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గుడారము ప్రక్కనే వుంటూ వారికి రక్షణ ఏర్పాట్లు చేసేవారు.

ఇలాగే హ॥జత్ హాతిబ్ బిన్ బల్తఅ (రజి) ప్రస్తావన కూడ గలదు. వీరు 65 సం॥ల వయసులో హి॥జి 30వ సం॥లో మదీనాలో మృతి చెందిరి. హ॥జత్ ఉస్మాన్ (రజి) వారి అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. యాకూబ్ బిన్ అత్బ ఇట్లు ఉల్లేఖించిరి. హాతిబ్ బిన్ బల్తఅ (రజి) మృతి చెందినప్పుడు 4 వేల దీనార్లు, దిర్‌హమ్‌లు కలిగి వుండిరి. ఒకసారి వారు (రజి) ఒక దాసుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక ఫిర్యాదు తీసుకొని వచ్చి, హాతిబ్ (రజి) తప్పక నరకములో ప్రవేశించునని అనెను. వారు సల్లం ఇట్లనిరి. నువ్వు అబద్ధమాడినావు. అతడెన్నడు నరకములో ప్రవేశించడు. ఎందుకనగా అతడు బదర్ యుద్ధము, హుదైబియహ్ ఒప్పందములో పాల్గొన్నాడు.

చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇంకా మరికొందరు అనుచరుల (రజి) గురించి తర్వాత ప్రస్తావింతును. ఇన్ షాఅల్లాహ్

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّا اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ۔
عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ
لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*